COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 14 నవంబర్, 2021.

## కామ్రేడ్ మానికొండ సూర్యావతి శతజయంతి సభను జయప్రదం చేయండి

కామ్రేడ్ మానికొండ సూర్యావతి శతజయంతి సభ 16 నవంబర్, 2021న విజయవాడ (మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం)లో జరుగుతుంది. ఈ సభకు సిపియం పోలిట్‌బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్ ప్రధాన వక్తగా హాజరవుతున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు డి.రమాదేవి లు సభలో ప్రసంగిస్తారు.

13 సంవత్సరాల వయసు నుండి 1993 జులైలో చనిపోయే వరకు పేదలకోసం, మహిళలకోసం పోరాడిన ఆదర్శ నాయకురాలు కామ్రేడ్ సూర్యావతి. సమానహక్కుల కోసం కమ్యూనిస్టులు సాగించిన పోరాటంలో రెండు సార్లు జైలుకు వెళ్ళారు. 3 సార్లు పంచాయతీ సర్పంచ్‌గా, ఎమ్మెల్సీగా, మండలాధ్యక్షురాలిగా ప్రజా ప్రయోజనాలే పరమావధిగా కృషి చేశారు. గ్రామీణ కార్మిక మహిళలను సంఘటితం చేసి హక్కుల సాధనలో ముందు నిలిచారు. శ్రమ దోపిడి, హింసోన్మాదానికి గురవుతున్న మహిళలు, ప్రజల హక్కులకోసం సాగుతున్న పోరాటాన్ని సూర్యావతి గారి స్ఫూర్తితో సాగించాలి. 16వ తేదీన జరుగనున్న సభలో పెద్దయెత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.

జె. ప్రభాకర్

(జె.ప్రభాకర్)

ఆఫీసు కార్యదర్శి